# నిషా

టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి



మద్రాసు - హవురా నేషనల్ హైవేలో ఒక చోట తుఫాను తాకిడిలో కొట్టుకుపోయిన ఓ పెద్ద బ్రిడ్జి యొక్క రికన్‌స్ట్రక్షన్ వర్కు జరిపించడానికి అత్యవసరంగా డిప్యుటేషన్ మీద వెళ్ళినప్పుడు నేను కొన్ని సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ముఖ్యంగా దాదాపు వారం రోజుల పాటు సైట్‌లోనే రెసైడ్ అయిపోవాల్సి వచ్చింది.

టార్పాలిన్ క్లాత్‌తో వేయబడ్డ చిన్నడేరా నా రెసిడెన్సీ అయింది. అందులో కూర్చోడాన్కి ఓ గాద్రేజ్ కుర్చీ, పడుకోవడాన్కి ఓ క్యాంప్‌కాట్ ఉండడం ఓ ఘనతగా భావించాల్సి వచ్చింది ఆ ప్రదేశంలో ఆ పరిసరాలలో.

చుట్టుప్రక్కల ఎటుచూసినా అద్భుతమైన ప్రకృతి సౌందర్యం, విపరీతమైన చలిగాలులు నా మనసునూ, శరీరాన్ని క్రొత్త, క్రొత్త కోరికలతో నింపేశాయి. చెట్టులేని ప్రదేశంలో ఆముదపు చెట్టే మహావృక్షం అన్నట్టు ఆ కీకారణ్యం లాటి ప్రదేశంలో రాత్రింబవళ్ళు కష్టపడుతున్న ఆ నిర్భాగ్య జీవుల మధ్యన ఉన్న ఆ తెల్లటి గిరిజన యువతి నా కళ్ళకు అప్సరసలా కన్పించడం మొదలు పెట్టింది.

వైజాగ్‌లో నాకు మామూలుగా కన్పించే అందమైన ఆడవాళ్ళతో పోల్చితే ఈ యువతి అనాకారే నిశ్చయంగా. కానీ నా భార్యతో పోల్చి చూసుకుంటే మాత్రం ఈమె మంచి అందగత్తె అనుకోవచ్చు ఖచ్చితంగా.

నా పెళ్ళినాడు నా శ్రీమతి ప్రఫుల్లముఖిని చూసినప్పుడు నా మిత్రులంతా ముక్కుల మీద వేళ్ళేసుకున్నారు. ఒకరిద్దరయితే రహస్యంగా అడగనే అడిగారు. అప్పటికప్పుడే "ఈమెను ఏం చూసి చేసుకున్నావురా వెధవా?" అని. నేను చిన్నగా నవ్వి మౌనం వహించాను. మా మామగారు నిండుకుండ. అందుకే తన ఘనతను మా పెళ్ళిలో ఎంత మాత్రమూ కన్పరచలేదు. చాల మామూలుగా సర్వసాధారణంగా జరిగింది మా వివాహం. అందుకే చాలమంది నేను ప్రఫుల్లముఖిని ఏం చూసి చేసుకున్నానో సరిగా అర్థం చేసుకోలేకపోయారు.

దాదాపు ఏడు సంవత్సరాలుగా జూనియర్‌గా కాలం గడిపిన నేను నా పెళ్ళయిన తరువాత మూడు నెలలలోపే అసిస్టెంట్ ఇంజనీరుగా ప్రమోషనును పొందాను మా మామగారి కృషి వల్ల. ఆరు నెలలు పూర్తి కాకమునుపే విశాఖపట్నానికి బదిలీ అయింది నాకు. విశాఖపట్నంలో ప్రఫుల్లముఖి పేరిట బీచ్ రోడ్డులో చిన్న బంగళా ఉంది. విశాఖపట్నం చేరుకోగానే ఆ బంగాళా ముందు మామగారు నాకు ప్రజంట్ చేసిన మారుతి కారు తళతళలాడుతూ కన్పించింది.

నా జీతం మొత్తం బ్యాంకులో పడేసుకోవడం తప్ప ఇంటి ఖర్చంటూ నాకేమి ఉండదు సామాన్యంగా. నేనేది కోరుకున్నా గంటల మీద నాకు లభిస్తుంది. ఎందరో సీనియర్లని తోసిరాజని నన్ను ఎగ్జిక్యూటివ్‌ను చేస్తారు పైవాళ్ళు త్వరలో.

ప్రఫుల్లముఖిని వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నప్పుడు నేను వేసుకున్న ఎస్టిమేట్సులో ఒక్కటీ కాన్సిల్ కాలేదు. అందుకే నాకు ప్రఫుల్లముఖి ఏనాడూ వికారంగా కన్పించలేదు. నిజానికి కూడా నేను నా భార్యను చాల ప్రేమించాను, ప్రేమిస్తున్నాను. బహుశా నాలాంటి వాళ్ళ ప్రేమ డబ్బుతో ముడిపడి వుండి సౌకర్యాలతో, ఆనందాలతో పెరుగుతుందేమో తెలియదు.

నన్ను కొలాప్స్ అయిన బ్రిడ్జి పనికి డిప్యూటీ చెయ్యగానే మా మామగారికి ట్రంకాల్ చేసి ఓ మాట చెప్పి వుంటే గంటల మీద నా డిప్యుటేషన్ కాన్సిల్ అయి వుండేది. కానీ నేనా పని చెయ్యలేదు. రొటీన్ లైఫ్‌తో డల్ అయిపోయి వున్నందున కాస్త థ్రిల్ వెతుక్కుంటూ వచ్చేశాను ఇక్కడికి.

కటిక చీకటిలో, పరమ చలిలో క్యాంప్‌కాట్ మీద సరయిన నిద్ర లేకుండా రెండు రాత్రులు గడిపాక ఆ గిరిజన యువతి పొందు లేకుండా అక్కడ చీకటిరాత్రులు గడపడం అసంభవం అనిపించింది.

ప్రతి పనికీ ఓ మార్గం ఉంటుంది. అయితే నాలాంటి అనుభవ రహితునికి.... అలాంటి వాటిలో మార్గం లభించడం కష్టమైన పని. అందుకే ఆ మారుమూల ప్రదేశంలో నా కోరిక తీర్చుకోవడానికి సరయిన మార్గం నాకు లభ్యం కాలేదు. అక్కడ ఎదుటి వారి అవసరాలను చూపులతోనే గ్రహించేసి మార్గం చూపగల ఖరీదైన బ్రోకర్లు కానీ, ఖరీదైన అమ్మకందార్లు కానీ లేరు.

నేను చెయ్యదలచుకున్న పని వర్క్ ఇన్స్పెక్టర్లకూ, మేస్త్రీలకూ, కంట్రాక్టర్లకూ తెలియకుండా జరగాల్సినది. ఎందుకంటే అన్నిటి కన్నా ముఖ్యమైనదైన ప్రెస్టేజిని కోల్పోరాదు.

మూడవ నిద్రలేని రాత్రి కూడా గడచిపోయాక నాకు ఒక మార్గం దొరికింది. ఆ మార్గాన్ని పట్టుకుంటే నా పని జరగవచ్చుని అన్పించింది. ఆ మార్గం ...లేదా ఆ మార్గదర్శకుడు కళాసీ బాబు. కళాసిబాబు కంట్రాక్టర్ల పనికి పనివాళ్ళను తీసుకువచ్చి జరిపించే వ్యక్తి. అందంగా, హుషారుగా ఉండే ముప్పయి యేళ్ళ యువకుడు.

కళాసీబాబు అసలు పేరేమిటో నాకేకాదు అక్కడున్న వాళ్ళ కెవరికీ తెలిసినట్లు లేదు. ఆ మూడు రోజుల ముఖ పరిచయంతో నేను అతన్ని గూర్చి తెలుసుకున్న దాన్ని బట్టి అతను బాగా చదువుకున్నవాడే! మరే ఉద్యోగమూ దొరకక కంట్రాక్టర్లకు పనివాళ్ళను తెచ్చి పని చేయించే సబ్ కాంట్రాక్టరుగా జీవితం నెట్టుకొస్తున్నాడు. రోజు కూలీ తనే చెల్లించి పనివాళ్ళను తెచ్చి పనులు చకచకా జరిపించడం అతని పని. పని ముగిసిన తరువాత మొత్తం పనికి కంట్రాక్టర్ల వద్ద డబ్బు తీసుకుంటాడు. సామాన్యంగా అతను నవ్వపోవడమంటూ ఉండదు. మనిషి సదా నవ్వుతూ, సునిశితమైన హాస్యంతో ఇతరులను నవ్విస్తూ ఉంటాడు. మంచి కలుపుగోరు మనిషి అతను.

నెమ్మదిగా అతనితో మామూలు సంభాషణలతో పరిచయం కాస్త పెంచుకుని సాయంకాలం అయిన తరువాత ఈవినింగ్ వాక్ వెళ్ళినట్లు అలా వెల్తూ అతన్ని వెంట రమ్మని పిలిచాను. వచ్చాడు!

దాదాపు అరమైలు పిచ్చాపాటి మాట్లాడుతూ నడచి వరదలలో కొట్టుకుపోకుండా నిలబడ్డ ఓ గట్టి బ్రిడ్జి గోడ మీద కూర్చున్నాను. అతను తటపటాయిస్తుంటే "పరవాలేదు కూర్చో!" అంటూ ప్రక్కలో కూర్చోబెట్టుకున్నాను.

అక్కడ, అప్పుడు నెమ్మదిగా సున్నితంగా విప్పి చెప్పాను నా కోరికను గూర్చి.

అతని కళ్ళలో కన్పించి కన్పించనట్లుగా నా మీద అసహ్యంలాంటి భావమేదో కదిలింది.

"ఎవరు బాబూ, పెద్దగంగు మీదనా మీ దృష్టి పడ్డది?!"

కొద్దిగా కరకుగానే అయినా నవ్వుతూనే అడిగాడు. అతను అడిగిన విధానానికి కొద్దిగా హర్టు అయినా పైకి కన్పరచలేదు నేను ఆ విషయాన్ని.


"పెద్ద గంగో, చిన్న గంగో పేరు తెలియదు నాకు. తెల్లగా, సన్నగా, పొడుగ్గా వుంటుందే.... ఈ రోజు ఎఱ్ఱగళ్ళ చీర కట్టుకుని పని చేస్తుందే... ఆవిడ!" అన్నాను.

"ఆ! ఆమే పెద్దగంగు!"

"అయితే ఆమెను.. ఈ రోజు రాత్రి పది గంటలు దాటిన తరువాత నెమ్మదిగా, రహస్యంగా నా టెంటులోనికి వచ్చేయమని చెప్పు. డబ్బు ఎంత కావాల్సినా ఇస్తానులే!" అన్నాను. నేను క్యాంపుకాట్‌కూ నాకూ మధ్యన నా చేతులలో ఆమెను ఊహించుకుంటూ ఎటూ బయటపడిపోయాను కాబట్టి కళాసీబాబు ముందు నేను సిగ్గు పడలేదు.

"అసంభవం బాబూ.. అది మాత్రం కానిపని మరెవర్నైనా చూపించండి.. ప్రయత్నం చేస్తాను. ఆమె మాత్రం తన ఎత్తు బంగారం రాశి పోసినా ఎవరి వద్దకూ వచ్చినా రాదు!" అన్నాడు.









"నిజంగానా?"

"అవును బాబూ!"

"ఎలా తెలుసు?"

"స్వానుభవం!"

నేను నమ్మలేనట్టు చూశాను. కళాసిబాబు చెప్పడం మొదలు పెట్టాడు.

* * * *

దాదాపు ఏడు సంవత్సరాల క్రితం సంగతి బాబూ.... నేను అప్పుడప్పుడే పనివాళ్ళను కంట్రాక్టర్లకు సప్లయి చేసి పెట్టడం నేర్చుకుంటున్నాను.

ఒక సిమెంటు రోడ్డు వెయ్యడానికి చాల పెద్ద సంఖ్యలో పనివాళ్ళు కావాల్సి వచ్చినప్పుడు నేను పనివాళ్ళ పల్లెలకు స్వయంగా వెళ్ళి చార్జి డబ్బులు కాక రోజువారి కూలీ తలకు రెండ్రూపాయలు ఎక్కువ ఇస్తానని ఆశపెట్టి మనుషులను తీసుకు వచ్చే ప్రయత్నంలో ఉన్నప్పుడు మొట్టమొదటిసారి చూశాను ఆమెను... అంటే పెద్దగంగును.

ఆమె అన్న పెద్దరంగుడు చాలసార్లు నేను పంపించిన ప్రదేశాలలో పని చేశాడు అప్పటికే. అయితే వాడికి అంత అందమైన చెల్లెలుందని నేను ఎలా అనుకోగలను?

ఇప్పుడు ఆమెలో ఏం అందముందని? అప్పుడు.... అంటే నేను తొలిసారి ఆమెను చూసిన రోజులలో ఎంత అందంగా ఉండేదో మాటలతో చెప్పలేను నేను.

నాకు అప్పటికే పెళ్ళయింది. నాకు స్త్రీ వ్యసనమూ లేదు ఎప్పుడూ. అయినా పెటపెటలాడిపోతున్న ఒంపులున్న పెద్దగంగును చూడగానే నాలో వ్యామోహం ఉప్పెనలా పొంగింది.

ప్రతిరోజూ మంచి సోపుతో స్నానం చేయించి, మంచి పోషణలో వుంచి, మంచి సిల్కు చీరలు కట్టబెడ్తే ఎలా ఉంటుందో ఊహించడాన్కి ప్రయత్నాలు చేశాను వచ్చిన పని మరచిపోయి. 'ఈమెను పొందలేనిజన్మ నిరర్థకం' అని కూడా అనుకున్నాను.

ఎక్కువ మంది మనుషులు అర్జంటుగా కావాలి రోజుకి మూడు రూపాయలు ఎక్కువ కూలీ ఇస్తానని చెప్పేసరికి పెద్దరంగడు గంగును కూడా పనిలోకి తీసుకు వచ్చాడు. పని జరుగుతున్న రోడ్డు వద్ద అటూ ఇటూ తిరుగుతూ ఆమెను చూస్తూ ఉండేవాడ్ని.

పెద్ద, గొప్ప అట్రాక్షన్ ఉండేది నాకు ఆమెలో.

రోజులు, వారాలు, నెలలు గడచిపోయాయి. నా కోరిక మాత్రం తీరలేదు. ఎన్ని రకాలుగా, ఎందరి ద్వారా ప్రయత్నించినా కూడా ఒకే మాట జవాబుగా లభించేది.

"అది నిప్పు నాయనా! ఆ పని మాత్రం కానిపని... అలాంటి ఆలో చనే పెట్టుకోకు!"

ఎందరు నిరుత్సాహ పరచినా నాకామె మీద ఏర్పడిన భ్రమ తగ్గలేదు. "ఆఫ్టాల్ ఒక గిరిజన పిల్ల... ఇంకాస్త ప్రయత్నం చేస్తే ఏదో ఒక చోట, ఏదో ఒక ఆశకు పడిపోక ఏం చేస్తుంది?" అనుకుంటూ కోరికలు పెంచుకోసాగాను. చివరికి నా స్థితి ఎలా తయారయిందంటే... నా భార్యతో సన్నిహితంగా, ఏకాంతంగా ఉన్న సమయాలలో సైతం కళ్ళ ముందు పెద్దగంగు రూపమే మెదుల్తూ ఉండేది. ఆమెతో కలసి ఒక్కరోజయినా శారీరక సౌఖ్యం అనుభవించకపోతే కాలం ధుర్లభం అయిపోతుందనిపించింది.

చివరికి ఒకనాడు ఆమెను ఏకాంతంగా కలుసుకుని ఆమె మీద నాకెంత ఇష్టం వుందో తెలిపి నా కోరిక తీర్చమంటూ ఆమె చేతులు పట్టుకుని ప్రాధేయపడ్డాను. ఆమె కాదంటే క్రింద పడవేసి బలవంతంగా అయినా నా కోరిక తీర్చుకోవాలి అనేంత వాంఛతో ఉన్నాను అప్పుడు.

"రెండు నెలలలో నా మనువయ్యా!" అంది ఆమె.

"అయితే ఏమిట్? ఒక్కసారికి ఏమవుతుంది?" చాల తమకంగా అన్నాను.

"నీవు ఎంగిలి చేసిన ఎంగిలి కూడు నన్ను మనువాడినోడికి పెట్టమంటావయ్యా?"

ఎందుకో చాచి చెంప మీద కొట్టినట్టయింది. నన్ను ఆవహించిన మత్తు ఒక్కసారిగా వదిలిపోయినట్లయింది క్షణాల మీద. నేను తేరుకునేసరికి నా ముందు ఆమె లేదు... ఎందుకో? వళ్ళు జలదరించింది.

కొద్దిరోజులు గడిచిన తరువాత ఆమెకు పెళ్ళయింది. ఆమె కూలి పనికి రావడం మానేసింది. ఆమె భర్త, ఆమె అన్న తరచుగా నా వద్దకు పనులకు వస్తుండేవారు.

మూడు సంవత్సరాలు గడిచాయి. ఆమె మీద నాకు ఉండిన కోరిక పూర్తిగా తగ్గిపోయింది క్రమక్రమంగా. ఆమెకు ఇద్దరు పిల్లలు పుట్టారని తెలుసు... అయితే ఆమె పెళ్ళయిన తరవాత ఆ మూడేళ్ళలో నేను ఆమెను చూడలేదు.

నిర్మాణంలో వున్న ఓ వాటర్ ట్యాంకు క్రింద నిలబడి ఏదో పని చేస్తున్న పెద్దగంగు భర్త నెత్తి మీద పైనుండి బరువైన మట్టిగడ్డలు జారి పడటంతో దుర్మరణం పాలయిపోయాడు ఒకనాడు హఠాత్తుగా. అతను చనిపోయిన తరువాత కొంత కాలానికి పెద్దగంగు మళ్ళీ పనిలోకి రావడం మొదలు పెట్టింది.

ఆమె శరీరంలో మునుపటి మెరుపులు లేవు. ఆమె ముఖంలో విషాదపు మరకలు తప్ప తళుకులులేవు. ఆమెలోని వంపులూ, సొంపులూ అన్నీ కరిగిపోయాయి ఎప్పుడో. అయినా నాలో ఆమె పట్ల 'ఆ కోరిక' అధికం అవసాగింది మళ్ళీ. ఒంటరితనంతో మగ్గుతున్న మనిషి తోడు కోసం ఎదురు చూస్తుంది అనే వింత భ్రమ కారణం.

నాకు అప్పటికి ఒక విషయం అనుభవంలోకి రాలేదు. మళ్ళీ ఒకసారి అవకాశం కల్పించుకుని ఆమెను నిలేశాను.

"ఆడు తిని వదిలేసి పోయిన ఎంగిలి కూడు నీవు తింటావయ్యా?"


ఆ ప్రశ్న తిరుగులేని రిటార్ట్ అయింది నాకు. నా మీద నాకే చాల అసహ్యం కలిగింది. తరువాత ఆమె మీద నాకు కోరిక కలగలేదు ఎప్పుడూ. ఆమె చుట్టూ సంచరించడం కూడా మానేశాను.

ఒకసారి పెద్దరంగడు పనిలోకి వస్తే యదాలాపంగా అడిగాను. "రంగా నీ చెల్లికి మళ్ళీ పెళ్ళి చెయ్యరాదా?" వాళ్ళ ప్రాంతంలో మళ్ళీ పెళ్ళి

# బాంబినో పులిహోర

**2 ప్యాకెట్లు బాంబినో వెర్మిసెల్లి**
**10, 12 కప్పుల నీళ్ళు**
**1 చంచా నూనె**
**1 కర్వేపాకు కట్ట**
**1 కప్పు చిక్కని చింతపండు పులుసు**
**రుచికి తగ్గట్టు ఉప్పు**

**నీళ్లను మరిగించండి. బాంబినో దానిలో వేసి, వార్చి ప్రక్కను పెట్టండి. నూనెను మరిగించి దానిలో ఎర్రమిరప కాయలు, కర్వేపాకు, ఆవాలు వేసి వేయించి 5 నిమిషాలు తర్వాత వీటిని బాంబినో వెర్మిసెల్లితో కలపండి. చింతపండు పులుసు దీనిలో వేసి ఉప్పును మరియు పసుపు కలపండి కొత్తిమీరి కలిపి వడ్డించండి.**



చేసుకోవడం అంటే వారి తెగలో ఎవరితో నైనా కలసి **ఉండిపోవడం అంతే!!**

"అది ఒప్పుకోలేదయ్యా!"

"ఏమట?"

"దానికున్నది నేనొక్కడే అన్న బాబూ! తను ఎవరితో నైనా మళ్ళీ కలిస్తే పదిమంది నన్ను చూసి 'వాడి చెల్లెలు పలానా వాడితో వుంది' అని అనుకుంటారటయ్యా! నా మరియాద కోసం అది చచ్చినా అలాంటి పని చేయనంది. అదిగాక చచ్చినోడి మీద దానికి చెడ్డ భ్రమయ్యా! అది బిడ్డల్ని చూసుకుని కాలం గడిపేస్తుంది తప్ప తప్పటడుగు వెయ్యదు!" అన్నాడు పెద్దరంగడు కళ్ళు తుడుచుకుంటూ. వాడి కంఠ స్వరంలో ఎంత గర్వమో? ఎంత సంబరమో?

# నిప్పు

దీక్ష పుచ్చుకున్న యోగులూ, తపస్సు చేసుకునే ఋషులూ మాత్రమే కాదు సామాన్య మానవులలో ని అతి సామాన్యులు సైతం కొందరు శారీరక సుఖాలను తేలికగా విస్మరించి జీవించగలరు అన్న సంగతి నాకు ఆనాడే అనుభవంలో కి వచ్చింది.

కళాసీబాబు చెప్తున్న సంగతులు వింటున్న నేను ప్రక్కకు తిరిగి నా కంటిలో సుడి తిరిగిన కన్నీటికి కళాసీబాబు చూడకుండా కొనగోటితో సుతారాంగా చెరిపేసుకున్నాను.

"ఆ నాటి నుండి నేను ఆమె వైపు కన్నెత్తి చూడలేదు బాబూ.... ఎందుకో? తెలుసా? భయం... పాపభీతి! ఆమె నిజంగా అగ్గిలాంటిది. ఆమెను పొందడం అసాధ్యం. మీకు కావాలంటే రాత్రికి మరెవర్నైనా ఏర్పాటు చేస్తాను. పెద్ద కష్టం కాకపోవచ్చు!" అన్నాడు.

ఒక నిముషం ధీర్గంగా ఆలోచించాను.

"ఒద్దు!" అన్నాను తరువాత సిన్సియర్‌గా, ఖచ్చితంగా.

స్త్రీ వ్యసనం నాకూ లేదు. నా భార్య ప్రఫుల్లముఖిని తప్ప మరో స్త్రీని తాకి ఎరుగను నేను. ఒక రకమైన వింత వాతావరణంలో విశృంఖలంగా నాలో కోరికలు పుట్టుకు వచ్చాయి. అయితే ఆ గిరిజన యువతిని గూర్చి పూర్తిగా తెలుసుకున్నాక నా మీద నాకే జుగుప్సలాటిది కలిగింది. నాలో కలిగిన వింత కోరికలన్నీ నాకే వికృతంగా అన్పించ సాగాయి తలచుకుంటే.

ఆ రోజు రాత్రి నా టెంట్‌లో క్యాంప్‌కాట్ మీద ఎలాంటి వికారాలూ లేకుండా గాఢంగా నిద్రపోయాను.

★ ★ ★ ★

సి. సి. మిక్చర్ మిషన్ వద్ద నుండి కూలీలు సిమెంటు కాంక్రీటు మిక్స్‌ను ఇనుప బొప్పులతో ఒకరికి ఒకరు అందించుకుంటున్నారు వరుసగా. బ్రిడ్జి మీదకు నిరవధికంగా సాగిపోతున్నాయి. ఇనుప బొచ్చెలు సిమెంటు కాంక్రీటు మిక్స్‌ను మోసుకుంటూ తన కుడిచేతి వైపున వ్యక్తి చేతులలోంచి వచ్చి పడే ఇనుప బొప్పులను అందిపట్టుకుని తన ఎడం చేతి వైపున్న యువతి చేతులలోకి విసురుతూ యంత్రంలా పని చేస్తున్న పెద్దగంగును సన్ గ్లాసెస్‌లోంచి పరీక్షగా చూశాను.

నేను పాలిటెక్నిక్ కాలేజిలో చదివే రోజులలో పెద్దక్కయ్య మా ప్రక్క ఇంటి ముస్లిం యువకుడితో వెళ్ళిపోయి బెంగుళూరులో అతన్ని వాళ్ళ ఆచారం ప్రకారం నిఖా చేసుకుంది. చాల రోజుల వరకూ నన్ను చూసి కాలేజిలో యల్. పి. డి. బి. (లేచిపోయిన దాని బ్రదర్) అనుకుని నవ్వుకునే వారు కొందరు ఆకతాయి వెధవలు.

చిన్నక్కయ్య పెద్దక్కయ్య కేమి తీసిపోలేదు. ప్రేమించాను అంటూ రాజారావును పెళ్ళి చేసుకుని సంవత్సరం అయినా తిరగక మునుపే అతనితో


## సినీతారలు

1986 సినీతారల అడ్రసుల లిస్ట్‌తో ముగ్గురి తారల కలర్ కార్డ్ బొమ్మలు రు. 5/- లు. అడ్రసుల లిస్ట్‌తో నలుగురి తారల శృంగార ఫోటోలు రు. 10/- లు. కేవలం అడ్రసుల లిస్ట్ రు. 2/- లు.

కావాల్సినవారు ఎం.ఓ. చేయండి.

**వై. కె. మూర్తి,**
దాసరివారివీధి, విజయవాడ-2.

**B.A./B.Com., ఎంట్రన్స్**
ఆంధ్రా/ఓపెన్ యూనివర్శిటీ

ఏ విద్యార్హతా లేకుండా 20సం.లు నిండినవారు ఒక్క సంవత్సరములో ఎంట్రన్స్ వ్రాసి B.A./B.Com., ఇంగ్లీషు/తెలుగు మీడియంలో చదువవచ్చును అత్యున్నత పోస్టల్/ఓరల్ శిక్షణ తేలిక పద్ధతిలో వ్రాయబడిన నోట్సు తక్కువఫీజు వివరములకు ప్రాస్పెక్టస్ రు 5/ యం.ఓ

డైరక్టర్ ఫోన్ 3803.
**శ్రీ లక్ష్మీ ట్యుటోరియల్స్**
కొత్త వంతెన వద్ద, తెనాలి 522201.(A.P.)

**తాజా వార్తలకు**
**న్యాయమైన వ్యాఖ్యలకి**
**ఆంధ్రపత్రిక**
**చదవండి!**

తెగదెంపులు చేసుకుని జాన్‌ని మళ్ళీ పెళ్ళి చేసుకుంది ఓ చర్చిలో.

వాళ్ళకున్నది ఒకే ఒక తమ్ముడు. నేను ఎంత హర్ట్ అవుతానో, ఎంత షైఫేల్ అవుతానో అని నన్ను గూర్చి వాళ్ళు ఏ కోశానా ఆలోచించలేదు. వాళ్ళలో లేని ఆలోచనా, హృదయ వైశ్యాల్యమూ, సంస్కారమూ చదువనేదే ఎరుగని, ఈ గిరిజన యువతిలో స్పష్టంగా కన్పిస్తున్నాయి.

పెద్దక్కయ్య కూతురూ, చిన్నక్కయ్య కొడుకూ ఇద్దరూ మా అమ్మా నాన్నల దగ్గరే పెరుగుతున్నారు. పిల్లల్ని చూసుకునే తీరికా, ఓపికా అక్కయ్యలకి లేదు నిజానికి తోడులేని జీవితం గడుపుతూ శరీరం అరిగిపోయేలా కూలి పని చేస్తూ పిల్లల కోసమే బ్రతుకుతోంది ఈ అట్టడుగు ప్రజానీకంలోని ఓ పెద్ద యువతి.

ఉత్తర దక్షిణాల మధ్య ఎంత తేడా? ఎంత దూరం?

అమ్మకు పెద్దక్కయ్య మీదా, నాన్నకు చిన్నక్కయ్య మీదా విపరీతమైన ప్రేమ ఉండడంతో నన్ను గూర్చి సరిగా పట్టించుకొనే లేదు. నా తల్లిదండ్రులు. నాకూ కొన్ని ఇష్టాలూ, అయిష్టాలూ ఉంటాయన్న సంగతే ఎవరూ గుర్తించలేదు. కాలేజి ఫీజులు కూడా ఎన్నో పర్యాయాలు కొందరు మిత్రుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి చెల్లించుకున్న నాకు డబ్బంటే విపరీతమైన వ్యామోహం ఏర్పడడంలో తప్పేముంది?

★ ★ ★ ★

పెళ్ళయిన తరువాత నా అందానికి గానీ, నా తెలివితేటలకు గానీ ప్రఫుల్లముఖి ఇంప్రెస్ కాలేదు. నన్ను తను ప్రాణాధికంగా ఆరాధించడానికి కారణం నా శీలసంపద. నన్ను అంతగా ప్రేమించే నా భార్యకు ద్రోహం చెయ్యలేదన్న తృప్తి మిగిల్చుకున్నాను. అయితే నా గొప్పదనం ఏమీలేదు అందులో.

నేను ఆ తీవ్రతలో కోరుకున్న స్త్రీ ఒక గొప్ప మనిషి కాబట్టి నా శీలసంపద ముక్క పోకుండా నిలచింది. అలా కాక ఆ స్త్రీ సామాన్యురాలయి వుంటే నా క్యారక్టరనే తెల్లకాగితం మీద చిరస్థాయిగా నల్లని మరకలు చెరగని ముద్రల్లా పడిపోయి వుండేవి.

"అన్నా" అని పిలిచే అమ్మాయితో 'ఆ' సాంగత్యం కోసం ఆరాట పడే యువకులూ, "సోదరా" అని సంభోదించే వ్యక్తితో 'ఆ' సాంగత్యాన్నే కోరుకునే యువతులూ, "అమ్మా" అని సంభోదిస్తూనే పాపపు చూపులు ప్రసరించే ప్రముఖులూ పుష్కలంగా ఆత్మవంచన చేసుకుంటూ బ్రతికేస్తున్న ఈ సమాజంలో పెద్దగంగు లాంటి వాళ్ళు చాల తక్కువ శాతం మాత్రమే.

పెద్దగంగు ఓ గొప్ప క్యారెక్టరు నిజానికి. అయితే ఆమె క్యారక్టర్ని గుర్తించగలిగిన వారు ఎవరు? అంత ఓపికా తీరికా ఈ సమాజంలోని మనుషులకు ఉండదు.

మానవ నిర్మితమైన ఈ సమాజపు గోడల మధ్యన ఈ గిరిజన యువతికి ఓ స్థానమంటూ ఉండకపోవచ్చు... కానీ నా జ్ఞాపకాల పొరల మధ్యన ఈమెకెప్పటికీ ఓ ఉన్నత స్థానం వుండిపోతుంది శాశ్వతంగా!

కొందరికి కొన్ని అయాచితంగా లభిస్తాయి అంతే!!

★ ★ ★ ★

బహుశా ఇక జీవితంలో పెద్దగంగును మళ్ళీ చూసే అవకాశం నాకు రాకపోవచ్చు. అయితే ప్రఫుల్లముఖిని తప్ప మరో స్త్రీని కోరుకునే దౌర్భాగ్యం మాత్రం నాకు ఇక సంప్రాప్తించదు. పెద్దగంగుతో నాకు ఏర్పడిన పరోక్షపు పరిచయం నాలో ఆ ఔన్నత్యాన్ని తెచ్చిపెట్టింది.

జీవితంలో ఒకోసారి ఎదురయ్యే చిన్న చిన్న సంఘటనలు శాశ్వతమైన పరిణామాలను తెచ్చిపెట్టగలవు.

వర్క్ ఆఖరిసారి చెక్ చేసే నెపం మీద స్పాటుకు వెళ్ళి ఆఖరిసారి పెద్దగంగును కూడా చూసి వచ్చాను.

జీపు ఎక్కే ముందు కళాసీబాబును ప్రక్కకు పిలచి అతని చేతిలో ఐదు వంద రూపాయల నోట్లు ఉంచి అన్నాను. "పెద్దగంగుకూ, ఆమె పిల్లలకూ బట్టలు తీసి ఇవ్వు!"

కళాసీబాబు విచిత్రంగా చూశాడు నాకేసి. తరువాత కొంత చనువు తీసుకుని నా డబ్బు నా షర్టు జేబిలో ఉంచేశాడు.

"కష్టం బాబూ! పెద్దగంగు పది నయాపైసలు కూడా ఉచితంగా తీసుకోదు! ఇవ్వాలని అనుకోవడం అవివేకం. ఒక విషయం చెప్పనా? ద్వేషంతో తాకినా, కోరికతో తాకినా, ప్రేమతో తాకినా... నిప్పును ఎలా తాకినా కూడా చెయ్యి కాలుతుంది బాబూ! క్షమించండి!!" అన్నాడు.

అర్థం చేసుకున్నాను.

అతనితో హృదయపూర్వకంగా కరచాలనం చేసి వెనక్కి తిరిగాను. నేను ఎక్కి కూర్చోగానే జీపు కదిలింది.

ఒక్కసారి కూడా వెనక్కి తిరిగి చూడలేదు నేను. నా కళ్ళలో తిరిగిన నీళ్ళు నిజాయితీ పరుడైన కళాసీబాబుకు కన్పిస్తాయని మాత్రం కాదు. . □

## మనిషి – ఊహ

రుధిరం కదనం అనిపలికితే
అది విప్లవం
అధరం మధురం అని వ్రాస్తే
అది కవిత్వం
జాతి, జీవనం అని అరిస్తే
అది నాస్తికత్వం
దేశం అభ్యుదయం అంటే
అది పిచ్చితనం
శిక్ష క్రమశిక్షణ అని వాదిస్తే
అది నిరంకుశత్వం
స్వాతంత్ర్యం, స్వేచ్ఛ అని
మౌనం వహిస్తే
అది చేతకాని దనం

— వై. ఆర్. ముదిగొండ

